


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :235 గురువారం , డిసెంబర్ 18, 2025, పేజీలు -20 వెల :5/-


## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే

అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు





**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా -మిగతా2లో

# తెలంగాణలో ముగిసిన పంచాయితీ ఎన్నికలు

●మూడో విడతలో పలు చోట్ల స్వల్ప ఘర్షణలు ●ఉదయం నుంచే క్యూలో నిలబడ్డ ఓటర్లు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు.




కాగా, మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో -మిగతా2లో

## స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. -మిగతా2లో



## 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

20నుంచి 22కు వాయిదా వేసిన ప్రభుత్వం

**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ -మిగతా2లో

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

**తెలంగాణపత్రికప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. -2లో



## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సిఎం

**తెలంగాణపత్రికప్రతినిధి:** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు.

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

●సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది
●ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం



**తెలంగాణపత్రికప్రతినిధి:** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. -2లో

## రాజధాని కాలుష్యంపై ఆందోళన

50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం

**తెలంగాణపత్రికప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. -మిగతా2లో

## జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

గడువును 19 వరనకు పొడిగించిన హైకోర్టు

జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం

**తెలంగాణపత్రికప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా,




డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా -మిగతా2లో

## జర్మనీలో రాహుల్ పర్యటన

మ్యూనిచ్‌లో బిండబ్ల్యూ ప్లాంట్ సందర్శప

తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన



**తెలంగాణపత్రికప్రతినిధి:** జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ..తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర -మిగతా2లో

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు

**తెలంగాణపత్రికప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని..ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా -మిగతా2లో



## ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లా నేత ప్రేలాపనలు

-రెచ్చగొట్టే వ్యాఖ్యలపై భారత్ ఆగ్రహం -బంగ్లా హైకమిషనర్‌కు సమన్లు

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు హస్నాత్ అబ్దుల్లా ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై భారత్ చర్యలకు ఉపక్రమించింది. బంగ్లాను అస్థిరపరిస్తే.. సెవన్ సిస్టర్స్(7 ఈశాన్య రాష్ట్రాలు)ను ముక్కలు చేస్తామని హస్నాత్ అబ్దుల్లా బహిరంగంగా హెచ్చరించారు .ఈ విషయమై ఆ దేశ హైకమిషనర్ మహ్మద్ రియాజ్ హమీదుల్లాకు భారత్ సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య -మిగతా2లో



# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

**–మొదటిపేజీ తరువాయి:** ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

# 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**–మొదటిపేజీ తరువాయి:** డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

**–మొదటిపేజీ తరువాయి:** రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్కానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# రాజధాని కాలుష్యంపై ఆందోళన

**–మొదటిపేజీ తరువాయి:** ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (Kvnn)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

**–మొదటిపేజీ తరువాయి:** సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.

# ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లా నేత ప్రేలాపనలు

**–మొదటిపేజీ తరువాయి:** బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్‌లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై హామీదుల్లా ముందు ఆందోళన వ్యక్తం చేసింది భారత విదేశాంగ శాఖ. ఢాకాలోని ఇండియన్ ఎంబస్సీపై బంగ్లాదేశీయులు బెదిరింపులకు పాల్పడటాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. బంగ్లాలో ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధించి ఇండియాపై తప్పుడు కథనాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ ఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా సరైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. భారత్.. బంగ్లాదేశ్‌తో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఆ దేశంతో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నామని.. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు గుర్తు చేసింది. తాత్కాలిక ప్రభుత్వం తన దౌత్య బాధ్యతలకనుగుణంగా బంగ్లాలోని భారత మిషన్లు, పోస్టుల భద్రతను నిర్ధారించాలని ఆశిస్తున్నట్టు స్పష్టం చేసింది ఇండియా. కాగా.. గతేడాది విద్యార్థుల ఆందోళన తర్వాత బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా రాజీనామా చేశారు. నాటి నుంచి భారత్– బంగ్లా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి నాయకులు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే.. వీటిని ఎప్పటికప్పుడు భారత్ ఖండిస్తూనే ఉంది.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

**–మొదటిపేజీ తరువాయి:** అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# తెలంగాణలో ముగిసిన పంచాయితీ ఎన్నికలు

**–మొదటిపేజీ తరువాయి:** ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా కొనసాగాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. పోలింగ్ బూత్‌లో ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ పోలింగ్ ఏజెంట్లపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారు దాడికి పాల్పడ్డారు. తమకు ఓట్లు వేయాలంటూ కాంగ్రెస్ ఏజెంట్లు పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తుండటంతో బీఆర్ఎస్ ఏజెంట్లు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. దీంతో నలుగురు గాయపడ్డారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్‌పూర్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో సర్పంచ్ అభ్యర్థి సహా పలువురు గాయపడ్డారు.పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకు కూర్చున్నారు. ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన సొంత గ్రామం దోమ మండలంలోని శివారెడ్డిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే మొదటి రెండు దశల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో ఓటమిని ఎదురుచూశారు. అలా తనకు కూడా కావొద్దని అనుకున్నారో ఏమో.. ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకుని కూర్చుకున్నారు. ఓటేయడానికి వెళ్లే వారిని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలంటూ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల నియమావలికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రం వద్ద కూర్చున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. సొంత ఊరిలో ఓడిపోతే పరువుపోతుందనే ఉద్దేశంతోనే ఆయన ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

**–మొదటిపేజీ తరువాయి:** సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ–లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

**–మొదటిపేజీ తరువాయి:** ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# జర్మనీలో రాహుల్ పర్యటన

**–మొదటిపేజీ తరువాయి:** దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిదని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.÷ాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

**–మొదటిపేజీ తరువాయి:** మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశు భ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## నూతన సర్పంచ్ వైస్ సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు ఆలపాటి

తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 17

దమ్మపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో సంచలన విజయం నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి ,ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఆంగోత్ శ్రీనివాసరావులను దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ నివాసంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ,ఆలపాటి రామచంద్రప్రసాద్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు అలానే దమ్మపేట సర్పంచ్ స్థానం కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇది కార్యకర్తల్లో మనోబలాన్ని ఉత్సాహాన్ని నింపిందన్నారు. రానున్న ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో కూడా మండల వ్యాప్తంగా అఖండ విజయం సాధించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు అలా అదే విధంగా మండల వ్యాప్తంగా నూతనంగా సర్పంచ్ లుగా ఎన్నుకోబడ్డ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాభివృద్ధి కోసం నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ నూతన పద్ధతులను ఆచరిస్తూ సమగ్ర గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మల్లాపూర్ నూతన సర్పంచ్ కి ఘన సన్మానం

మల్లాపూర్ డిసెంబర్ 18 2025 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండల కేంద్రం లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ కి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం మండల అధ్యక్షుడు న్యావనంది నడిపి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తోకల పవన్, సలహాదారుడు ఎల్ల చిన్న దేవయ్య, పట్టణ అధ్యక్షుడు ఎల్ల ఆశాలు, కార్యదర్శి న్యావనంది నికేష్, సభ్యులు న్యావనంది పెద్ద నర్సయ్య, ఎల్ల గంగాధర్, సురేష్, దేశవేణి గంగారాం, న్యావనంది చిన్న నర్సయ్య, ఎల్ల లక్ష్మీనారాయణ, కల్లెడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## రామచంద్రపురం డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం డివిజన్ సాయి జ్యోతి నగర్ కాలనీ, రోడ్ నంబర్–8 పరిధిలో ఇటీవల వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కారణంగా రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో, వాటి మరమ్మతుల కోసం సుమారు రూ.13.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు శనివారం స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బూరుగడ్డ పుష్పనగేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో ఇంకా మిగిలి ఉన్న డ్రైనేజీ పనుల కోసం కూడా నిధులు మంజూరు చేయించామని, 10 రోజులలో డ్రైనేజీ పనులు ప్రారంభించి, అనంతరం సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అశ్విన్ గౌడ్‌తో పాటు రాజనర్సింహ, ప్రసాద్, మురళీధర్ రెడ్డి, చంద్రశేఖర్, మోహన్, బేగరి పెంటయ్య, మల్లికార్జున్, బలరాం, నీలి రాజు, వెంకట్ రెడ్డి, ఆర్వీ రాజు, భోపాల్ రెడ్డి, గారెల శ్రీశైలం, కాశాల వీరేశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా ఇంద్రేశం ప్రతి వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు

-త్వరలో 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం..
-పట్టుదలతో పని చేస్తే సాధించలేనిది ఏదీ లేదు..
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
-మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం పంపిణీ..
-నూతన వార్డులకు చెత్త సేకరణ రిక్షాల పంపిణీ..
-బస్ షెల్టర్ల ప్రారంభం..








పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

నూతనంగా ఏర్పడిన ఇంద్రదేశం మున్సిపాలిటీ అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ..అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తున్న 56 మంది పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా యూనిఫామ్ అందజేశారు. అనంతరం ఆరు గ్రామాలకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిపాలన వికేంద్రీకరణ.. ఆర్థిక అభ్యున్నతి.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఇంద్రేశం కేంద్రంగా నూతన మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు..సంక్షేమ పథకాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని తెలిపారు. తొలి విడతగా ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతోపాటు ఆస్తులు, భూముల విలువలు పెరుగుతాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మొదలు పారిశుద్య కార్మికుల వరకు ప్రతి రోజు వారికి కేటాయించిన వార్డుల్లో పారదర్శకంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. పట్టుదలతో పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదు అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ సంస్థల ద్వారా సిఎస్సార్ నిధులు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డిఈ వెంకటరమణ, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక





పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని.. బుధవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ సర్వీసు కాలంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ వారి సూచనలు కీలకమని తెలిపారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ సాయి జ్యోతి నగర్ కాలనీ, రోడ్ నంబర్–8 పరిధిలో ఇటీవల వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కారణంగా రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో, వాటి మరమ్మతుల కోసం సుమారు రూ.13.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు శనివారం స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బూరుగడ్డ పుష్పనగేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో ఇంకా మిగిలి ఉన్న డ్రైనేజీ పనుల కోసం కూడా నిధులు మంజూరు చేయించామని, 10 రోజులలో డ్రైనేజీ పనులు ప్రారంభించి, అనంతరం సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అశ్విన్ గౌడ్‌తో పాటు రాజనర్సింహ, ప్రసాద్, మురళీధర్ రెడ్డి, చంద్రశేఖర్, మోహన్, బేగరి పెంటయ్య, మల్లికార్జున్, బలరాం, నీలి రాజు, వెంకట్ రెడ్డి, ఆర్వీ రాజు, భోపాల్ రెడ్డి, గారెల శ్రీశైలం, కాశాల వీరేశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

సంగారెడ్డి డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో వెబ్ పోస్టింగ్ ద్వారా ఎనిమిది మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ పరశుపంకాజ్ పరిశీలించారు. జిల్లాలో పోలింగ్ జరుగుతున్న తీరును అక్కడి పోలీస్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ పూర్తయి ఫలితాలు ప్రకటించే వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు ఎస్పీ రఘునందన్ రావు కూడా పాల్గొన్నారు. ఇక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అందరికీ ఆదేశాలు జారీ చేశారు.

## ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు

-తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న రక్తదాన సేవలకు గుర్తింపు

కామారెడ్డి ,డిసెంబర్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24,2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు.భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతి నిది, తెలంగాణ పత్రిక (డిసెంబర్, 17))



శాయంపేట మండలం మాందారిపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు దారంగుల పాణి విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వయంగా బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇళ్లపై నుండి ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ను చూశారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు.

## ఓటు వేయడానికి సైకిల్ పై 148 కిలోమీటర్ల ప్రయాణం చేసి ఓటేసిన మాజీ సైనికుడు

సంగారెడ్డి డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లా పంచాయతీ ఎన్నికల నీ పద్యంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు మాజీ సైనికుడు మల్లయ్య సైకిల్పై 148 కిలోమీటర్ల ప్రయాణం చేశారు. హైదరాబాదు నుంచి తెల్లవారుజామున 4. 20 నిమిషాలకు బిహెచ్ఎల్ నుంచి బయలుదేరి 10 గంటల కు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు చేరుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. చల్లటి సళ్ళు ఉదయం 4:30 నుంచి ఆయన సైకిల్ పై వచ్చినందుకు ఓటు వినియోగించుకున్నందుకు గ్రామస్తులు అందరూ ఆయనను అభినందించారు. సైకిల్పై వచ్చి ఓటేసి చల్లటి గాలిలో మల్ల తిరుగు ప్రయాణమయ్యారు గ్రామస్తులందరూ ఆయనను ప్రశంసించారు. ఉన్నచోటే ఉండి దొంగలు కొందరు ఉంటారు కానీ మాజీ సైనికుడైనటువంటి మల్లయ్య భారతమాత జెండాను కట్టుకొని సైకిల్ కు భారత దేశంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని దృఢ సంకల్పంతో సైకిల్ పై వెళ్లి ఓటు వేసి తిరుగు ప్రయాణమయ్యారు. ఇలాంటి మాజీ సైనికులకు యువత సలాం చేయవలసింది.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రెటరీ ని కలిసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక



ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరత ఉపాధ్యాయుల కొరత కొన్ని పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకమును కొనసాగించుటకు వంట గదుల కొరత కొన్ని పాఠశాలలో మరుగుదొడ్డుల కొరత ఎంపీపీస్ వెస్లీ నాచారం పాఠశాల కు నూతన భవన నిర్మాణం వంటి వాటిని మంజూరు చేయుట కొరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముందుగా ఈ సమస్యలను వివరించి వారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ బి అజిత్ రెడ్డి ని కలిసి ఉప్పల్ నియోజకవర్గంలోని పాఠశాలలలో సదుపాయాలను ఉపాధ్యాయుల కొరతను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ కాప్రా డివిజన్ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## సర్పంచ్ ల ప్రమాణస్వీకారం వాయిదా

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక




రాష్ట్రంలో సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం వాయిదా పడింది. తొలుత కొత్త సర్పంచ్ లు ఈ నెల 20న బాధ్యతలు చేపడతారని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఆ రోజు ముహూర్తం బాగాలేదని కొత్త సర్పంచ్లు విజ్ఞప్తి చేయడంతో ప్రమాణ స్వీకారాన్ని ఈ నెల 22కు మార్చింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22న నూతన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది

## ఓటమిని చవిచూసిన 10 మంది మాజీ వార్డు సభ్యులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



కల్వకుర్తి మండలంలోని ఓ మేజర్ గ్రామపంచాయతీలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 మంది మాజీ వార్డు సభ్యులు గతంలో గెలిచిన వార్డు సభ్యులు ఓటమి చెందారు. ఇందులో పార్టీలను పక్కన పెడితే అభివృద్ధి చేసేవారు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కూడా ఓటమి పాలయ్యారు,గతంలో పనిచేసిన ఉపసర్పంచ్, సర్పంచి అభ్యర్థికి పోటీ చేసి ఓటమి పాలై మళ్లీ వార్డు సభ్యులుగా పోటీ చేసినప్పటికీ ఓటమి చెందాల్సి వచ్చింది గ్రామాల స్థాయిలో ఎన్నికలలో మద్యం,డబ్బులు ఏరులై పారింది. వార్డు స్థాయిలో రెబల్ బెడద ఎక్కువ కావడంతో ఓటమి చెందాల్సి వచ్చింది. గ్రామస్థాయిలో సామాన్యుడు పోటీ చేయాలంటే లక్షల రూపాయలు ఉంటేనే ఒక వార్డు సభ్యునిగా పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గ్రామస్థాయిలో రాజకీయం చేయాలంటే ఒకప్పుడు మంచితనం మానవత్వం పనిచేసేది ఇప్పుడు మాత్రం డబ్బు,మద్యంతో ఓటర్లను మభ్యపెట్టి నేను గెలవకున్నా సరే అవతలి వ్యక్తి గెలవకూడదని అసూయతో గ్రామస్థాయి రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.మొత్తానికి పనిచేసే కార్యకర్త కన్నా డబ్బులు ఉన్నవారిది రాజ్యం అన్నట్టు గ్రామస్థాయిలో రాజకీయాలు నడుస్తున్నాయి అని చెప్పవచ్చు.

## రెండవసారి గెలిచిన బొల్గాం యాదిగిరి రెడ్డి

-బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన యంగంపల్లి గ్రామస్తులు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా బోల్గ%శీ% యాదగిరి రెడ్డి 17 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ యంగంపల్లి ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలను అందించినందుకే రెండవసారి సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. గతంలో గ్రామ అభివృద్ధికి తన సొంత నిధులతో మంచి నీటి కొరకు తల్లిదండ్రుల పేరిట నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు, గ్రామంలోని దేవాలయాలకు తనవంతు కృషి చేసినట్టు తెలిపారు. రెండవసారి సర్పంచ్ గా తనను ఎన్నుకున్నందుకు యంగంపల్లి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని బోల్గ%శీ% యాదగిరి రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు

-కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, డిసిసి అధ్యక్షుడితో పాటు మాజీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు కండువా కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, అదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో భారీగా ప్రజాప్రతినిధులను గెలిపించుకునేలా పార్టీ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తున్న తరుణంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తు ముందుకెళుతున్నామని చెప్పారు. పార్టీ పటిష్టత కోసం నిబద్ధతతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ నూతనంగా పార్టీలో చేరిన యువకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు సంగీతం శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిమల్ల భాను, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు పోగుల దేవరాజు, పట్టణ యూత్ మాజీ అధ్యక్షుడు చిందం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ ఆకేని సతీష్, నాయకులు కలిం, ఆడెపు ప్రసాద్, రాపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక





మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్ లో సుమారు 50 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు బాబానగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీలో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఏఈ శ్రవంతి స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ చిగుళ్ల శ్రీనివాస్ తండా వాసుగౌడ్ నెమలి రవి రాపోలు సతీష్ కుంటి కృష్ణ జలగం శ్రీనివాస్ నాగరం బాబు పీరు నాయక్ ఉస్మాన్ కర్రె శంకర్ మసూద్ అహ్మద్ మెండ రఘు శంకర్ రెడ్డి హనుమండ్ల విజయ్ సనాల రవి వెంకట్ భాస్కర్ రమేష్ నాయక్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు

# జనావాసాల మధ్య మురికి నీరు పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17





బైపాస్ రోడ్డు 1వ వార్డు సీతారాం నగర్ లో జనావాసాల మధ్య మురుగునీరు ప్రవేశించడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ, పిల్లలు రోగాల పాలవుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.మురికి కాలువలు నిర్మించకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లమీద పారుతూ నీరు ఎక్కువైన కొద్దీ ఇళ్లలోకి కూడా వస్తుందని ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించి మురుగు కాలువలు నిర్మించి మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లమీద పారకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# సాయిబాబా దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం

నర్సంపేట డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక





నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ లో సాయిబాబా దేవాలయం వద్ద చుట్టూ దాదాపు 300 మీటర్ల మేర డ్రైన్ టూ డ్రైన్ (మోరి నుండి మోరి వరకు) సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైనాయి ఈ సందర్భంగా 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం టెండర్ అయిన అభివృద్ధి పనులు బుధవారం రోజు ప్రారంభమైనాయి సాయిబాబా దేవాలయం చుట్టూ ఉన్న రోడ్లను మోరి నుండి మోరి వరకు పూర్తిస్థాయిలో మట్టి లేకుండా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పూర్తి సహకారం తో నిర్మాణం పనులు జరుగుతున్నాయని సాయిబాబా దేవాలయానికి వచ్చే భక్తులకు అరికాలకు మట్టి అంటకుండా రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయ శ్రీనివాస్ వార్డ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కొంపెల్లి సాంబయ్య వెంగళ రాములు సంఘపు రమేష్ వెంగళ సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్, కటారి ఉత్తమ్ కుమార్, జీజుల కార్తీక్, వాజిద్, సాయిబాబా దేవాలయం కమిటీ సభ్యుడు దూపటి గురు సాయి.

## శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ధనుంజయ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





-ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమం సందరరేగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష?నగర్ కాలనీలో గల శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి దేవాలయంలో శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. స్వామివారి దర్శన అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వామివారి పల్లకి మోస్తూ ప్రదక్షిణలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి గార్లను శాలువాలతో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అకాడమీ నుండి రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, చారి, బాలయ్య గౌడ్, నగేష్, కత్తుల రాజ్ కుమార్, శేఖర్ గౌడ్, దుర్గయ్య మరియు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో బందోబస్త్ పర్యవేక్షించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్






(తెలంగాణ పత్రిక డిసెంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం సత్తుపల్లి మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. తంబుర్ గ్రామంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు.ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల సందర్భంగా అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# భండారీ లేఔట్ సమస్యల పై అధికారులకు వినతులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17:





నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేసే ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో, 275 డివిజన్ (బండారి లేఔట్) ఏర్పాటు స్వాగతించదగినదని పేర్కొంటూ, డివిజన్ పేరు "భండారీ లేఔట్" గా సవరించాలని కోరుతూ స్థానికులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నిజాంపేట గ్రామ కంఠం కొంత భాగం ప్రగతి నగర్ వార్డ్‌లోకి వెళ్లిన అంశాన్ని సవరించి, నిజాంపేట డివిజన్ లేదా భండారీ లేఔట్ డివిజన్ పరిధిలో ఉంచాలని కోరారు. ఈ వినతిపత్రాలను కూకట్ పల్లి జోనల్ డిప్యూటీ కమిషనర్ వీ. శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అందజేశారు. రెండు రోజుల క్రితం హైడ్రా ప్రజావాణిలో తుర్కచెరువు వద్ద అక్రమంగా రేకులు వేసేందుకు రాడ్లు పాతుతున్నారంటూ ఫిర్యాదు చేయగా, అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని అవి తొలగించారని, ఈ సందరరేగా ఇన్స్పెక్టర్ నరేష్‌ను కలిసి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. బేగంపేట మెట్రో రైలు భవన్‌లో ఎండీ పేషీలో కలసి, జేఎన్టీయు కాలేజీ మెట్రో స్టేషన్ పేరును సవరించాలని వినతిపత్రం సమర్పించారు. ఒకప్పుడు "నిజాంపేట క్రాస్ రోడ్స్"గా ప్రసిద్ధి చెందిన ప్రాంతం యూనివర్సిటీ ముందున్న సిగ్నల్ వద్ద ఉండటంతో పాటు, నిజాంపేట–బాచుపల్లి–మల్లంపేట ప్రాంతాలకు నిజాంపేట పేరు అనుసంధానమై ఉండటం వల్ల, స్టేషన్ పేరులో "నిజాంపేట"ను చేరిస్తే పొరుగూరు నుంచి వచ్చే వారికి స్పష్టత ఉంటుందని వారు వివరించారు. తుర్కచెరువు సమీపంలోని ఖాళీ స్థలంలో మూడు ప్రభుత్వ భూములు ఉన్నాయని, స్థల యజమాని అన్ని వైపులా రేకులు వేసినట్లు గుర్తించిన స్థానికులు, అవి తొలగించి భూములను డీమార్కేషన్ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల అవసరాలకు వినియోగించాలంటూ సర్వే నంబర్లతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాచుపల్లి ఎమ్మార్వో వనితా రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భండారీ లేఔట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్లంబాయి నర్సింహారెడ్డి, కోశాధికారి పువ్వాడ విజయ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు పెద్ది తెచ్చిన 42 కోట్ల రూపాయలతో టెండర్ అయినా పనులను కొనసాగించాలి

– మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన నర్సంపేట బిఆర్ఎస్ పట్టణ కమిటీ..

నర్సంపేట డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక





నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగిల్లి వెంకటనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి..గత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధికై టి యు ఎఫ్ డి ఐ సి ఓ నుండి జీవో ఈ1/04/ టి యు ఎఫ్ ఐ డి సి/ సీఎన్/2018-19..తేదీ 02-08-2019 న 42 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఆనాడే నర్సంపేట పట్టణ అభివృద్ధికి 40 రకాల పనులను గుర్తించి కౌన్సిల్ ఆమోదం తెలిపి..టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి..గుర్తించిన పనులు ప్రారంభమై. పనులు పురోగతిలో ఉన్నాయని తెలియజేశారు ,కానీ గత 2 సంవత్సరాల నుండి పనులు నిలుపుదల చేశారని.. కావున ఆగిపోయిన పనులను పునరుద్ధరించి నర్సంపేట పట్టణ అభివృద్ధి కొనసాగించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, ఎండి పాషా,శివరాత్రి స్వామి,గద్దె చంద్రమౌళి,పెండం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు పైసా ప్రవీణ్,సంపంగి సాలయ్య, సంకినేని హనుమంతరావు,బైరి నాగరాజు,అలకుంట మురళి,సారంగం,పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17:



జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్. రెడ్డి నగర్ ఫేజ్–1లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ,కాలనీ వాసులం తా ఐక్యతతో ఒక్కతాటిపై నిలబడి కాలనీ అభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దయా, కృపా కటాక్షాలు ప్రజలందరి పై సంపూరంగా ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మరియు కాలనీ వెలేరే అసోసియేషన్ ఛైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్. శంకర్, జి. భారతీ, టి. శివరామిరెడ్డి, దేవాలయ కోశాధికారి పి. రాము, లక్ష్మీ మోహన్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, సమ్మయ్య నేత, తోకల నగేష్ రెడ్డి, మధు, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, కుంట వేణు, కుమార్‌తో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలుగు గుట్ట దేవాలయంలో మాస శివరాత్రి ప్రదోష కాల రుద్రాభిషేకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయము వెలుగుట్ట లో 18.12.2025 గురువారము మార్గశిర మాస బహుళ చతుర్దశి సందరరేగా సాయంత్రం 6:30 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారికి పంచామృత సహిత రుద్రాభిషేకం నిర్వహించబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి పెద్ద శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలర ని అభిషేకము రుసుము150/–ఓం నమఃశివాయ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు



## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఏన్కూర్ మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు. తూటక్క లింగన్నపేట, కోదండరామ పురం, తిమ్మరావుపేట, సూర్యతాండ, గార్లవొడ్డు, అక్కినపురం తండా, రేపల్లె వాడ,భద్రు నాయక్ తండా క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలు అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘి స్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ముథోల్: 17 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు పరిశీలించారు.ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన 16 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిని పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద దొంగ ఓట్లను వేయడానికి ఓటువేసిన అనంతరం చేతి వేలికి వేసిన సిరాను ఒక రసాయనంతో తొలగిస్తూ ఇంటలిజెన్స్ పోలీసులకు దొరికిన నయాబాదికి చెందిన ఆరాజుద్దీన్ పై రాష్ట్ర ఎన్నికల నియమావలి ప్రకారం కేసులు నమోదు చేయాలని ముథోల్ మండల తహసీల్దార్ ఎస్పై బిట్ల పెర్సిస్, ఎన్నికల ఆర్.ఓ లను కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. స్వాధీనం చేసిన రసాయనంను టెస్ట్ ల్యాబ్‌కు పంపించాలని సూచించారు. పోలింగ్ పూర్తయిన పోలింగ్ కేంద్రాలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట ముగిసేసారికి 75శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు.

## ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిని కలిసినా గద్ద క్రాంతి కిషోర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి బుధవారం గద్ద క్రాంతి కిషోర్ ఎర్ర కుంట పలు కాలిని లు బస్తీ లు తార్నాక డివిజన్ లో విలీనం చేయవద్దు అని ఎర్రకుంట తో సహా బస్తీలు కాలనీ లు నాచారం డివిజన్ లో ఉండాలని కోరడం జరిగింది పరమేష్ అన్న సమస్య పరిష్కరిస్తానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశ్ రెడ్డి మహేష్ యాదవ్ సంతోష్ రెడ్డి , సురేష్ గౌడ్ శంకర్ గౌడ్, కామిల్ తదితరులు పాల్గొన్నారు.

## భవ్య టాలెంట్ స్కూల్‌లో స్పోర్ట్స్ మానియా-2025 ఘనంగా నిర్వహణ..







రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి డిసెంబర్ 17, ( తెలంగాణ పత్రిక )

చదువులో మేటిగా, ఆటల్లో అగ్రగామిగా నిలుస్తూ ఎన్నో సంవత్సరాలుగా తన ప్రత్యేకతను చాటుకుంటున్న భవ్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మానియా-2025 క్రీడా మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దాదాపు 45 పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా వేడుకకు ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ సందీప్ ఆచార్య, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల ద్వారా మనోధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని ఆయన తెలిపారు. క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు..

## ఐ ఏ ఎల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.



కోదాడ : డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

న్యాయవాదుల సంక్షేమానికి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లయర్స్ కృషి చేస్తుందని ఆ సంఘ కేంద్ర కమిటీ సభ్యుడు ఓరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల నరసింహారావులు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం కోర్టు ఆవరణలో ఐఏఎల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.ప్రస్తుతం న్యాయవాదులకు అందుతున్న నగదు రహిత వైద్య సేవలు 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచి కుటుంబ సభ్యులందరికీ వర్తింపజేయాలని మరణించిన న్యాయవాది కుటుంబానికి ప్రభుత్వం అందించే 10 లక్షల రూపాయల సహాయాన్ని 20 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు సీనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, హనుమంతరావు, చలం, శ్రీధర్, కెవి, నవీన్, దావీద్, మురళి, బాలయ్య, నాగరాజు, మంద వెంకటేశ్వర్లు, కోదండపాణి,ఏజిపి సంపేట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యనిర్వహక అధ్యక్షులు నితిన్ నబీన్ సిన్హా గారిని బీజేపీ కేంద్ర కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణమ్మ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక). 16/12

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి  గారితో పాటు..తెలంగాణ బీజేపీ ఎంపీల బృందం. ఈ సందర్భంగా నూతనంగా బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా గారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఎంపీలు రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి,గోడెం నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ బాణాల వెంకట రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

- పేద వర్గాలకు, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి.

కోదాడ : డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే తపనతో, పేద వర్గాలకు ఎల్లప్పుడూ బాసటగా నిలబడిన స్వర్గీయ బాణాల వెంకటరెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. వెంకట రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని రేస్ ఐఐటి, రేస్ రెసిడెన్షియల్ బాలికల మరియు, వాగ్దేవి ఇంటర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట రెడ్డి సతీమణి విద్యాసంస్థల చైర్మన్ వసంత



వెంకట రెడ్డి, కుమార్తె డాక్టర్ బాణాల స్వేచ్ఛతో కలిసి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. వెంకట రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మాట్లాడుతూ. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజుతో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త అన్నారు. మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారూ, తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకోని మృత్యువు ఆయనను కబలించింది అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉయ్యాల నరసయ్య, డాక్టర్ సురేష్, నరసింహారావు, సిరికొండ శ్రీనివాస్,  మధు, శివ శంకర్, లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే

ఎలిగేడు, డిసెంబర్ 17, (తెలంగాణ, పత్రిక)

ఎలిగేడు మండలం తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు పెద్దపల్లి నియోజక వర్గంలో రెండు విడుదలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని నేడు బుధవారం రోజున జరుగుతున్న మూడోవ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీ లకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని ఇందు లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద



ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు పోతుందని రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# 1వ వార్డు లో మున్సిపల్ ట్యాంకర్ సహాయంతో పలు ఇళ్లకు నీళ్లు అందించిన

- 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..
- ప్రజల త్రాగునీరు  కోసం  నీళ్లు అడుగుతే దురుసుగా ప్రవర్తించిన అధికారి.....
- మాజీ ప్రజాప్రతినిధి ప్రజల సమస్యల కోసం ప్రశ్నించకూడదా అని మండిపడ్డారు....
- అధికారులు హక్కులను  కాలరాస్తున్నారని.....
- కేజీలు సరి చేయకపోతే కాళీ బిందెలతో మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు....

నర్సంపేట డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

గత వారం రోజుల నుండి నల్ల రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని..మిషన్ భగీరథ నల్ల నీళ్లు  వదలగా. పలుచోట్ల లీకేజీలు ఉండడంతో కొన్ని ఇళ్లల్లోకి నీళ్లు రాకపోవడంతో..మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం  సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి.. ఎలాగైనా ట్యాంకర్లు పంపించి ఇళ్లల్లోకి నీళ్లు రాని వారికి నీళ్ళు అందించే విధంగా చేయాలని కోరరు. బుధవారం రోజు ఉదయం మున్సిపల్ ట్యాంకర్లు పంపించగా దగ్గరుండి ప్రతి ఇంటికి ట్యాంక్ అని తీసుకెళ్లి నీళ్లు అందించిన మాజీ కౌన్సిలర్. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



మాట్లాడుతూ ఎక్కడైతే లీకేజీలు ఉన్నాయో అతి త్వరలోనే మరమతులు చేయాలని , 1వ వార్డు ప్రజలందరికీ నీళ్ల అందించాలని మున్సిపాలిటీ అధికారులతో అన్నారు.1వ వార్డులోని పలు గల్లీలో మిషన్ భగీరథ కనెక్షన్ లేని ఇళ్లల్లోకి కొత్త కనెక్షన్లు ఇవ్వాలని  తెలియజేశారు..గత సంవత్సర కాలం నుండి 1వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉన్నాయని.. నేను ఎన్నోసార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వగా.. కొంతవరకు ఆనాడు ఉన్న ఏఈ మరమతులు చేయించడం జరిగింది.. మిగతా లీకేజీలు ఇప్పటివరకు ముట్టుకోకుండా అలాగే గాలికి వదిలేయడం జరిగింది..పలుమార్లు ప్రస్తుత మున్సిపల్ ఏఈ , అసిస్టెంట్  ఏఈ లకు కూడా పైప్ లైన్ లీకేజీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. ఆయన గాని వారు ఎలాంటి పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అని సదానందం మండిపడ్డారు ..మున్సిపల్ అసిస్టెంట్ ఏఈ మాట్లాడుతూ నల్ల నీరు అలాగే వస్తుంది పైనుండే వస్తలేవు.. మీరెవరు మమ్మల్ని అడిగేందుకు వారి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని తెలిపారు..ఒక స్థానిక మాజీ కౌన్సిలర్ గా ప్రజల తరపున మాట్లాడి హక్కు నాకు ఉండదా అని ప్రశ్నించారు.. సమస్య ఉంటేనే కదా మేము అడిగేది అని అన్నారు. సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా అధికారులను నిలదీసి అడుగుతా అని అన్నారు.. ఒక ప్రజా ప్రతినిధికే కాదు  ప్రతి ఒక్క పౌరుడికి ప్రజల తరపున పోట్లాడే హక్కు ఉంటది అని తెలియజేశారు.. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని మరమ్మతులు చేయించి వార్డు ప్రజలందరికీ నల్ల నీళ్లు అందించాలని కోరారు.. లేని యెడల బిందెలు పట్టుకొని 1వ వార్డు మహిళా అక్క చెల్లెల తో కలిసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి





- కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన. అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ... గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు.

# జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యం

- రామాయంపేట పట్టణంలో ఆహార భద్రతా తనిఖీలు
- మెదక్ జిల్లా ఆహార భద్రత అధికారి స్వదీప్ కుమార్

తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి 17 డిసెంబర్

హెూటళ్లు, రెస్టారెంట్ల పై,చర్యలు తీసుకుని, ఆహార భద్రత ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లా ఆహార భద్రత నియంత్రణ అధికారి స్వదీప్ కుమార్ తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని అమోఘ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారి విస్తృత తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులు దుకాణంలో బూజు బట్టిన ఉన్న పాపడ్‌లు కనిపించాయి, స్టోర్ రూమ్‌లో దొరికిన గడువు ముగిసిన షెజ్వాన్ సాస్ బాటిళ్లను రెస్టారెంట్‌లోని చైనీస్ వంటగదిలో ఉపయోగిస్తున్నారు. ఈ వస్తువులను ధ్వంసం చేశారు. ఇతర ఉల్లంఘనలను గుర్తించి నోటీసు జారీ చేశారు, జరిమానా



విధించడానికి కేసు నమోదు చేయడానికి పంచమామ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రత తనిఖీ అధికారి స్వదీప్.కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హెూటల్ లో రెస్టారెంట్లు యాజమాన్యాలపై ఫుడ్‌సేఫ్టీ ఉక్కుపాదం మోపుతున్నదని అన్నారు. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్లు, రెస్టారెంట్లు, బార్లతో పాటు సూపర్ మార్కెట్లు, ఐస్‌క్రీం పార్లర్లు ఇతర వాటిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. FSSAI లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాకు వ్యాపారులకు, మీ ఆహార వ్యాపారం కోసం తప్పనిసరి అయిన FSSAI లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ను ఇప్పుడు సులభంగా పొందాలన్నారు. జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన FSSAI లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాకు ఆహార వ్యాపారులు హాజరై, తక్కువ సమయంలో నమోదు చేసుకోవాలని స్వదీప్ కుమార్ తెలిపారు. కొత్త రిజిస్ట్రేషన్ /లైసెన్స్ రీన్యూవల్ మోడిఫికేషన్ రిజిస్ట్రేషన్ మరియు లైసెన్స్ నమోదుకు తీసుకురావాల్సినడాక్యుమెంట్స్ ఆధార్ కార్డు,ఫోటో,పాన్ కార్డు,కరెంట్ బిల్లు IS ట్రేడ్ లైసెన్స్ లైసెన్స్/రిజిస్ట్రేషన్కి చెల్లించవలసిన ఫీజు 100/- నుండి 5000/- వరకు ఉంటుంది (మీ టర్నోవర్ ఆధారంగా) అందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ తనిఖీలలో ఫుడ్ శాంపిల్స్ అసిస్టెంట్ నజీర్, సిబ్బంది, అరవింద్ పాల్గొన్నారు.

# సిలోని బావి తండా సర్పంచ్ గా లక్ష్మీపతి నాయక్

- 175 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి పట్టం

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం సిలోని బావి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీపతి నాయక్ ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిన ఆయనకు ఓటర్లు విశేష మద్దతు పలికారు. ఈ ఎన్నికల్లో ఆయన 175 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యతతో గెలుపొందడం విశేషం. కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రజల మధ్య ఉండే నాయకుడిగా లక్ష్మీపతి నాయక్ గుర్తింపు పొందారు. తాగునీటి సమస్య పరిష్కారం, హండ్రెడ్ డేస్ ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో



ముందుకు వెళ్లడం ఆయనకు ప్రజల మద్దతు దక్కేలా చేసింది. గెలుపు అనంతరం లక్ష్మీపతి నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తానని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం చేస్తూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో బలమైన సంకేతంగా మారిందని, రానున్న కాలంలో గ్రామంలో అభివృద్ధి పథాలు మరింత వేగం పుంజుకుంటాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విద్య, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ ప్రజలందరికీ అండగా నిలుస్తానని పేర్కొన్నారు. నూతన సర్పంచ్‌పై గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తూ, లక్ష్మీపతి నాయక్ నాయకత్వంలో భావి తండా తాండ గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఒక్కరి కోసం అందరం - భువనగిరి గురుకుల పూర్వ విద్యార్థులు

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17

దసూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో బుధవారం మేళ్లచెరువు మండలం, కందిబండ గ్రామానికి చెందిన పోలే నరేందర్ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రథమ స్థానంలో ఉన్న భువనగిరి గురుకుల పాఠశాల , కళాశాల 1983 సంవత్సరం నుంచి విద్యాబుద్ధులు నేర్చుకొని వివిధ హెూదాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒక్కరి కోసం మనమందరం అనే ఆలోచన విధానంతో , పే బ్యాక్ టు ద సొసైటీ అనే ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరు వారి సంపాదన నుంచి తన కుటుంబానికి తన బిడ్డల



పై చదువుల కొరకు ఆసరాగా ఉండాలనే సదుద్దేశంతో ఒక 103816 /- రూపాయలను పోలే దివ్య పేరు మీదుగా 50,000/- పోలే నవ్య పేరు మీదగా 50,000/- రూపాయలను తొమ్మిది సంవత్సరాల ఏడు నెలల కాల పరిమితికి ఫిక్స్ డిపాజిట్ ఇండియన్ పోస్టల్ ఆఫీస్ హుజూర్ నగర్ నందు చేయడం జరిగింది. భవిష్యత్తులో భువనగిరి గురుకుల పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత చదువుతున్న విద్యార్థులు వారి యొక్క పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయ సహకారాలు, విద్యా వైద్య ఉపాధి మార్గాలను చూపించేందుకు పూర్వ విద్యార్థులందరూ కూడా సంఘటితంగా సమాజ అభ్యున్నత కోసం పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కదంతొక్కడానికి సిద్ధంగా ఉంటారు అని మంద రవి తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో మంద రవి, SSC-1997-98,బండి మధుసూదన్ SSC-1995-96, నందిగామ పాపయ్య SSC-1996-97, సురపల్లి రామారావు,SSC-1999-2000 నందిగామ నాగేశ్వరరావు, 1999-2000, పోలే ధనలక్ష్మి ,పోలే సుశీల లు పాల్గొన్నారు.

# శామీర్పేట్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యల పై ఏనుగు సుదర్శన్ రెడ్డి ఫైర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

మేడ్చల్ నియోజకవర్గం లోని శామీర్పేట్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో బలహీన వర్గాల బిడ్డల దుస్థితిపై ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి గారిని తీవ్రంగా దుయ్యబట్టిన సుదర్శన్ రెడ్డి గతవారం షామీర్పేటలోని బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న నాసిరకం ఆహారం అపరిశుభ్రమైన వసతు ల పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటనపై ఆయన నేడు హాస్టలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అవస్థలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో విద్యార్థిపై లక్షలాధి రూపాయల ప్రభుత్వ ధనము ఖర్చు చేస్తున్నామని చెప్తున్నా రేవంత్ సర్కారు ఆ యొక్క డబ్బును విద్యాశాఖ మంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి దోచుకుంటున్నారా లేదా అధికారులు దోచుకుంటున్నారా చెప్పాలి కనీస వసతులైన బెడ్లు డోర్లు లేని మరుగుదొడ్లు మురుగు నీటితో ఇక్కడి విద్యార్థుల జీవితాలు దుర్భరమయ్యాయి. సోషల్ మీడియాలో కింగుళం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ విద్యార్థుల ఆవేదనను చూసి సిగ్గు తెచ్చుకోవాలి కలుషిత ఆహారంతో విద్యార్థుల చర్మ వ్యాధులు మొదలుకొని అనేక రోగాల బారిన పడుతున్నారు. విద్యార్థులు ఎన్ని రకాల



అవస్థలు ఎదుర్కొంటుంటే స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి మాయమయ్యాడు. 30 స్కూల్స్ పెట్టాను 20 రాష్ట్రాల్లో విద్యాసంస్థల నెల కోల్పోయానని ఏతులు చెప్పే మల్లారెడ్డి జోకర్ బ్రోకర్ మాటలు పనులు బంద్ చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. నియోజకవర్గం లో ఈ విధంగా దుస్థితిని ఎదుర్కొంటున్న 20 గురుకుల పాఠశాలలో ఒక్కరోజు సందర్శించిన పాపాన పోని మల్లారెడ్డి కేవలం తన విద్యాసంస్థలు వ్యాపారాల కొరకే ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యాయి సోషల్ మీడియాలో పొంకనాలు కొడుతూ జీవితాన్ని గడుపుతున్నాడు ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వము స్థానిక ఎమ్మెల్యే ఈ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి కృషి చేయాలి.

## ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



దేవరుప్పుల, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం జనగామ జిల్లా బిఆర్ ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తన స్వంత గ్రామం అయిన దేవరుప్పుల మండలం పెద్దమాడూర్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆయన క్యూలైన్‌లో నిలబడి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

## రాష్ట్రస్థాయి చేతి వ్రాత, డ్రాయింగ్ పోటీల్లో మెరిసిన కేరళ స్కూల్ విద్యార్థులు



మల్లాపూర్ డిసెంబర్ 18

మల్లాపూర్ మండలంలోని కొత్త దామరాజ్ పల్లి గ్రామానికి చెందిన కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన చేతివ్రత మరియు డ్రాయింగ్ పోటీ విభాగాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సిబి అనిల్ సింగ్ మాట్లాడుతూ సీనియర్ విభాగంలో డ్రాయింగ్‌లో శ్రీనిత్, జూనియర్ విభాగంలో ఇమ్రాన్ మరియు సబ్-జూనియర్ విభాగంలో జహనవి బహుమతులు సాధించారు. చేతివ్రాతలో సీనియర్ విభాగంలో దేవప్రియ, జూనియర్ విభాగంలో ధీక్షిత మరియు సబ్-జూనియర్ విభాగంలో ప్రవర రెడ్డి బహుమతులు పొందారు.వీరికి కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు మరియు బహు మతులు, స్మారక చిహ్నాలు పంపిణీ చేశారు.

## 267వ డివిజన్ పేరు మార్పు కోరుతూ అభ్యంతరం



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

నూతనంగా విభజించిన 267వ డివిజన్ పేరును బండ్లగూడగా మార్చాలని కోరుతూ బండ్లగూడ మాజీ సర్పంచ్ ముత్యాల జయమ్మ డిప్యూటీ కమిషనర్ సురేష్‌కు, కార్పొరేటర్ మెట్టు కుమార్‌కు అభ్యంతర పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండ్లగూడ గ్రామం చారిత్రక ప్రాముఖ్యత, విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వడ్డే గోపాల్, మాజీ ఎంపీటీసీ నాగమణి, కాంగ్రెస్ నాయకులు ముత్యాల సంజీవ్ కుమార్, విమల, రేష్మ, సల్మాన్, బయమ్మ, రాములమ్మ, గాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక).17/12

జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గారు, ఎమ్మెల్యే విజయుడు గారు,చల్లా అగస్త్య రెడ్డి గారు.

## సర్పంచ్ గా గెలిచిన 82 ఏళ్ల కురువృద్ధుడు..

- గోకారం సర్పంచ్ గా పంజుగుల పరుశురాములు..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన 82 సంవత్సరాల పంజుగుల పరుశురాములు బిఆర్ఎస్,బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా బరిలో ఉన్నారు. వయోవృద్ధుడైన పరశు రాములు ప్రత్యర్థి అభ్యర్థి పై గెలుపొందారు. గతంలో సర్పంచిగా ఐదు సంవత్సరాలు సేవ చేసి,30 సంవత్సరాల అనుభవంతో గ్రామంలో చిన్న,పెద్ద తేడా లేకుండా అందరినీ పలకరిస్తూ అందరిలా మెలుగుతున్న పరుశరాములు సర్పంచ్ గా గెలవడం సంతోషకరమైన విషయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు

- కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని చి కళ్యాణపురి లోనీ ఆయన నివాసంలో శాలువాతో సత్కరించి భారీ కేక్ కట్ చేయించి బాణాసంచాను కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కొకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఫోటో బాలు ఉన్నారు.

## చంద్ర గట్టు గ్రామములో ఐమాక్స్ లైట్లకు బిజెపి నాయకులు భూమి పూజ



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 17

అమరచింత మండల పరిధిలోని చంద్రగట్టు గ్రామ చౌరస్తాలో బిజెపి ఎంపీ డీకే అరుణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి సహాయ సహకారాలతో ఐమాక్స్ లైట్లకు బుధవారం మండల అధ్యక్షులు మల్లారెడ్డి సురేందర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఐమాక్స్ లైట్లు అడిగిన గత ప్రభుత్వం పట్టించుకోలేదని బిజెపి ప్రభుత్వం మా అవసరాలను గుర్తించి మా గ్రామంలో ఐమాక్స్ లైట్లకు నిధులు ఇచ్చేందుకు చొరవ చూపారని అందుకు మా గ్రామ ప్రజలు రుణపడి ఉన్నామని వారు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికలు



ఆత్మకూరు: డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో పాటు 16 గ్రామాల్లో మూడో విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి.గ్రామపంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు నిర్వహించారు. హనుమకొండ జిల్లా పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ ఆత్మకూరు గ్రామపంచాయతీ ఎన్నికల తీరును పరిశీలించారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కుడా చైర్మన్, డిసిసి అధ్యక్షులు ఇనగల వెంకటరామిరెడ్డి దంపతులు ఆత్మకూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# బిజెపి సర్పంచ్ అభ్యర్థిని అభినందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

యాదాద్రి భువనగిరి జిల్లా, బిబినగర్ మండలం కోండమడుగు గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి కడెం పాండురంగం 200కు పైగా మెజారిటీ ఓట్లతో ఘన విజయం సాధించారు ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా ఆయన నివాసానికి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, పాండు లాంటి మంచి వ్యక్తిత్వం సేవాభావం గల నాయకులకు ఓటమి ఉండదని ఆయన అన్నారు అలాగే బిజెపి పార్టీపై



విశ్వాసంతో పాండు ను గెలిపించిన కోండమడుగు గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కరుణాకర్ జిల్లా యువమోర్చా అధ్యక్షులు



పవన్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ కావేరి మచ్చెందర్ రెడ్డి జిల్లా బిజెపి నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కడెం పాండు రంగం కు అభినందనలు తెలిపారు.

## కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంపై 'ఆర్ టీవీ' (ఆర్ టీవీ) అసత్య ప్రచారం - తక్షణ చర్యలు తీసుకోవాలని

- మల్యాల పోలీస్టేషన్లో హిందూ సంఘాలు ఫిర్యాదు

కోడిమ్యాల డిసెంబర్ 17. తెలంగాణ పత్రిక.

మల్యాల మండలం ముత్యంపేట గ్రామం ?శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి సంబంధించి నిన్న 'ఆర్ టీవీ' (ఆర్ టీవీ) న్యూస్ ఛానల్లో ప్రసారమైన ఒక వార్తా కథనం తీవ్ర అభ్యంతరకరంగా మరియు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉంది. ఈ విషయంలో వివిధ హిందూ సంస్థలు మరియు విశ్వ హిందూ పరిషత్ (వి హెచ్ పి) తరపున మేము ఈ ఫిర్యాదును సమర్పిస్తున్నాము. ముఖ్య అంశాలు.వాస్తవం:కొండపై కేవలం 'ఉప్పు సిద్ధాంతం' పనుల నిమిత్తం అటవీ శాఖ అధికారులు కొన్ని అనుమతులు మంజూరు చేశారు. తప్పుడు ప్రచారం: అయితే, ఆర్ టీవీ ఛానల్ ఈ విషయాన్ని వక్రీకరిస్తూ "కొండగట్టును కూల్చివేస్తారు" అనే తప్పుడూ శీర్షికతో (హెడ్ లైన్) వార్తను ప్రసారం చేసింది. ప్రభావం:ఈ అసత్య వార్త వల్ల క్షేత్ర మహత్యం దెబ్బతినడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఆంజనేయ స్వామి భక్తులు ఆందోళనకు గురయ్యారు.ఇది ఉద్దేశపూర్వకంగా హిందూ సమాజాన్ని భయాందోళనలకు గురిచేసే ప్రయత్నంగా మేము భావిస్తున్నాము. మా డిమాండ్లు ఆర్ టీవీ యాజమాన్యం వెంటనే ఆ తప్పుడు వార్తా కథనాన్ని అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుండి తొలగించాలి. తప్పుడు సమాచారాన్ని



ప్రసారం చేసినందుకు హిందూ సమాజానికి మరియు భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. మతపరమైన విద్వేషాలు మరియు ఆందోళనలు కలిగించేలా వార్తలు ప్రసారం చేసిన సదరు ఛానల్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పవిత్రమైన పుణ్యక్షేత్రంపై ఇటువంటి అసత్య ప్రచారాలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని మిమ్మల్ని కోరుతున్నాము. కార్యక్రమం విశ్వ హిందూ పరిషత్ (వి హెచ్ పి), మరియు వివిధ హిందూ ధార్మిక సంస్థలు.

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన ఊట్లపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్

అశ్వారావుపేట ఆర్ సి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లక్ష్మికుమారి, ఉపసర్పంచ్ సాదు జోషి, వార్డు సభ్యులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యేతో వారు చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సర్పంచ్ లక్ష్మికుమారి, ఉపసర్పంచ్ సాదు జోషిలను సాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రజల ఆశలు,



నమ్మకాలకు అనుగుణంగా పనిచేయాలని, గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు అధిక ప్రాధాన్యత లభిస్తోందని, అవసరమైన నిధులు, పథకాలను గ్రామానికి తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సర్పంచ్ లక్ష్మికుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో ఊట్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ సాదు జోషి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తామని పేర్కొన్నారు. వార్డు సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోవ్వాసి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం, రామకృష్ణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ యొక్క హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి రాజేశ్వర్.

హుజురాబాద్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

ఏఐఆర్ఎఫ్, ఎన్సిసిఐ పిఏ, ఏఐఎస్సిసిఓన్ పెన్షనర్ల సంఘాల పిలుపు మేరకు జమ్మికుంట రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచి ప్రెసిడెంట్ దాసరి రాజేశ్వర్ ఆధ్వర్యం లో రైల్వే స్టేషన్ ఆవరణ లో పెన్షర్స్ డే కు బదులుగా (ప్రభుత్వ విధానాలకు నిరసన గా పెన్షన్ రక్షణ దినోత్సవాన్ని శాంతియుతం గా నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా ఆరు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుక రావడం జరిగినది. 1,వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ రూల్స్ 2025 ను తక్షణమే రద్దు చేయాలని. 2,8 వ వేతన సంఘం, టి ఓ ఆర్ 2026 కు ముందు రిటైర్ అయిన వారికి పెన్షన్ సవరణలను తప్పని సరిగా చేర్చాలి. 3, 8 సిపిసి టి ఓ ఆర్ నుండి క్లాజ్ (ఎఫ్ ) III నాన్



కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాలకు నిధులు లేని ఖర్చు అనే అంశాన్ని తొలగించాలి. 4,ప్రస్తుతం ఉన్న రూ 10 లక్షల కోట్ల పెన్షన్ ఫండ్ ను కేవలం పెన్షన్ పథకాల కోసమే వినియోగించాలి మరియు ఆ మొత్తాన్ని పటిష్టంగా కాపాడాలి. 5, 8 వా వేతన సంఘం టి ఓ ఆర్ అమలు తేదీని 01 జనవరి 2026గా చేర్చాలి.6. 8వసిపిసిచర్చల యంత్రాంగంలో ఎస్ సి ఓ వి ఏ సభ్యులను భాగస్వామ్యం చేయాలి. పెన్షనర్ల దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. 1982 డిసెంబర్ 17న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ కోసం పోరాడినందున, ఈ ప్రభుత్వం 2025 నాటి ఒక చెల్లుబాటు బిల్లును తీసుకువచ్చింది.ఇది పెన్షనర్లందరికీ చాలా హానికరం అని వారి డిమాండ్ల కోసం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వర్ ఏఐఆర్ఆర్ఎఫ్, సిఇసి, మెంబర్, సికింద్రాబాద్ డివిజన్ ట్రెజరర్ జమ్మికుంట బ్రాంచ్ సెక్రటరీ శీలం మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ టంగుటూరి వెంకటస్వామి, బంగారి. విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ల ఖాజా మొయి నుద్దీన్, పర్శ రాములు, సమ్మయ, పర్శరాములు, ట్రెజర్ ఎండి. ఖాదర్ ఖాన్, తప్రా అధ్యక్షులు గరిగే చంద్రయ్య సెక్రటరీ లు ఎస్.రాజయ్య, సారంగపాణి, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మూడో విడత ఓట్ల లెక్కింపులో పాల్గొన్న జిల్లా అధికారిక బృందం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక).17/12

పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి శాంతియుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం మానవపాడు, ఎర్రవల్లి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్‌లో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని అన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను లెక్కించి, తరువాత వార్డ్ మెంబర్ బ్యాలెట్ పేపర్లను వేరుచేసి క్రమపద్ధతిలో ఓట్లను లెక్కించాలని అధికారులను ఆదేశించారు.అన్ని వార్డుల లెక్కింపులు పూర్తయ్యాక సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను కలిపి అభ్యర్థుల వారీగా లెక్కించాలని స్పష్టంగా సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ వ్యవస్థ, సిబ్బంది సమన్వయం సమర్థవంతంగా సాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫలితాలు వెలువడిన తరువాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ అనంతరం పోలింగ్ సామాగ్రిని రిసెప్షన్



కౌంటర్లో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పదవ బెటాలియన్ కమాండెంట్ జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్ నరేందర్ రెడ్డి, ఎన్నికల అధికారులు సుషిత, నరేష్, సయీద్ ఖాన్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కున్న 1,97,134 మంది ఓటర్లు

మొత్తం పోలింగ్ శాతం 87.43 %.

సంగారెడ్డి డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 87.43 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మూడవ విడతగా కల్హేర్ , కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణ్ ఖేడ్ ,నిజాంపేట్, న్యాల్కల్, సిర్గపూర్ మండలాలలో బుధవారం పోలింగ్ జరిగింది. ఈ ఎనిమిది మండలాల్లో కలిపి మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,97,134 మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. దీంతో మొత్తం 87.43 శాతం పోలింగ్ నమోదైంది.

మండలాల వారీగా పోలింగ్ వివరాలు :

1) కల్హేర్ మండలం,
మొత్తం ఓటర్లు:16,823
ఓటేసిన వారు.14,814
పోలింగ్ శాతం:88.06. %

2) కంగ్టి మండలం:
మొత్తం ఓటర్లు:34,992
ఓటేసిన వారు: 30,153
పోలింగ్ శాతం:86.17 %

3) మనూర్ మండలం:
మొత్తం ఓటర్లు:25,038
ఓటేసిన వారు: 22,372
పోలింగ్ శాతం:89.35 %

4) నాగల్ గిద్ద మండలం:
మొత్తం ఓటర్లు:23,924
ఓటేసిన వారు: 21,012
పోలింగ్ శాతం:87.83 %

5) నారాయణ్ ఖేడ్ మండలం,
మొత్తం ఓటర్లు:39,503
ఓటేసిన వారు.34,591
పోలింగ్ శాతం:87.57 %

6) నిజాంపేట్ మండలం,
మొత్తం ఓటర్లు:16,181
ఓటేసిన వారు:14,388
పోలింగ్ శాతం:88.92 %

7) న్యాల్కల్ మండలం.
మొత్తం ఓటర్లు:47,040
ఓటేసిన వారు:40,452
పోలింగ్ శాతం:85.99 %

8) సిర్గాపూర్ మండలం.
మొత్తం ఓటర్లు:21,982
ఓటేసిన వారు:19,352
పోలింగ్ శాతం:88.04 %

# రఘవపెట్ లో అయ్యప్ప పడిపుజ

స్వామివారికి పంచామృత అభిషేకాలు

భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు

మల్లాపూర్ డిసెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా మల్లపుర్ మండలం లోని రఘవపెట్ గ్రామంలో మేకర్తి వెంకటేష్, మెకర్తి హరి రోచన్ కన్నెస్వామి ల స్వగృహంలో బుధవారం వేద అర్చకులు నారంబట్ల భరధ్వజ శర్మ ల కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత



అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి.పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు అంకతి భరత్ కుమార్,మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్ ,సౌడల సంజీవ్,జిందం శ్రీనివాస్,అరె రమేష్,పుప్పాల రాజేష్,దేశెట్టీ రమేష్, మైలరపు లక్మణ్,చెదలు తిరుపతి, గురిజల రవి,జక్కపెళ్ళి శేఖర్, సుద్దల కార్తిక్ గౌడ్,న్యావనంది వినోద్,దుంపెట ముత్యం, అయ్యప్ప స్వామి దీక్ష పరులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వార్డులకు ధారా రోహిణి శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 17

మొన్న జరిగిన దమ్మపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన దారా రోహిణి తరుపున గెలిచిన వార్డ్ నెంబర్ లందరూ కి శు భాకాంకిక్షలు తెలియజేశారు, అదేవిధంగా ఓడిపోయినటువంటి వారు అధైర్య పడద్దని ఓటమితోనే తర్వాత విజయం వస్తుందని అని చెప్పడం జరిగింది. దమ్మపేట గ్రామపంచాయతీలో ఇచ్చినటువంటి వాగ్దానాలను అయితే నేమి దమ్మపేట గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి పన్నులు కట్టవలసిన అవసరం లేదని అటువంటి చెప్పినటువంటి దాన్ని కూడా ప్రతి ఒక్క ఇంటికి ఈ ఐదు సంవత్సరాలు బిల్లు కట్టించుకోకుండా ప్రజలకు ఉపయోగపడేలాగా ప్రశ్నించే గొంతుకు అవుతామని, గెలిచిన వార్డ్ నెంబర్లు దీన్ని



ప్రశ్నించాలని ప్రజల పక్షాన నిలబడాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా అధికారం లేకపోయినా మనం గెలుస్తున్నామనే సమాచారం తెలుసుకుని ఇంటిలిజెంట్ రిపోర్టుతో ఇక్కడ సర్పంచ్ ఎన్నిక ఎమ్మెల్యే ఎన్నిక అనే విధంగా జరిగింది దమ్మపేట గ్రామపంచాయతీ అని తెలుసుకోవాల్సిందిగా చెబుతున్నాం అని చెప్పారు. అదేవిధంగా దమ్మపేట గ్రామంలో ఇస్తానన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇల్లునయితేనేమి ఎన్నికల హామీలు వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీలను అమలేటట్లు ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని తెలియజేశారు అదేవిధంగా దమ్మపేట గ్రామంలో 240 ఓట్లు వస్తే విజయం మనదేనని ఒకసారి ఆలోచించాల్సిన బాధ్యత కూడా అధికార పార్టీకి ఉందని మా దమ్మేంటో నిరూపించామని చెప్పారు. మాకు ఓట్లు వేసిన ప్రతి ఒక్క దమ్మపేట గ్రామపంచాయతీ ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దారా రోహిణి . ధారా యుగంధర్, మోరంపూడి శ్రీనివాసరావు, దారా మల్లికార్జునరావు, వలి పాషా, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, గోల భవాని కృష్ణ యాదవ్, పసుమర్తి కుసుమాంబ, దారా రమేష్, పాకనాటి శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా, సున్నం శ్రీనివాసరావు, జలగం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్ గా మార్చకూడదు

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్ గా మార్చకూడదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.100రోజుల పని ఉపాధి హామీ చట్టాన్ని అనేకమంది దళితులు గిరిజనులు పేదలు రైతు కూలీలు వ్యవసాయ కూలీలు అందరూ కలిసి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయభూమి లేక మరియు రోజువారి పని దొరకలేని పరిస్థితులలో అనేక మంది పేదలు ఆకలితో అలమాటిస్తూ పని దొరకని పరిస్థితులలో పట్టణాలకు వెళ్ళలిసిన పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని అప్పటి యూపీఏ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి ప్రభుత్వమే సంవత్సర కాలంలో వంద రోజుల పనిని కల్పించాలని పోరాటం చేయడం వలన పార్లమెంటుతో చట్టాన్ని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి ఈ యొక్క చట్టాన్ని జాతీయ గ్రామీణ అభివృద్ధి 100 రోజుల పని అమలు చేయడం జరుగుతుంది.



అంతేకాకుండా పట్టణ ప్రాంతాలలో ఉన్న పేదల కోసం కూడా 200 రోజులకు పెంచాలని రైతు కూలీలు కార్మికులు కోరుతున్న సమయంలో ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఈ యొక్క చట్టాన్ని మార్చి ఒక స్కీం కింద తీసుకొని రావడం వలన అనేకమంది పేదలకి అన్యాయం జరుగుతుందని అందులో ఎక్కువగా ఎస్సీలు, ఎస్టీలు గిరిజనులు, బీసీలు వెనుకబడిన తరగతులకే చెందినవారే ఎక్కువగా ఉపాధి కోల్పోయి అర్థాకలితో ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇప్పటికి వందరోజుల పని ఆహార పథకంలో 60% మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరిస్తూ 40% రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పజెప్పిన కూడా సరైన పద్ధతిలో అమలు జరిగే పరిస్థితి లేదని ఈ యొక్క చట్టాన్ని మార్చలనే ఆలోచనల్ని వెనక్కి తీసుకోవాలని ఈ యొక్క స్కీం 200 రోజుల పని ఆహార పథకం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల భవిష్యత్తులో రైతు కూలీలని వ్యవసాయ కూలీలని కార్మికులని అందర్నీ కలుపుకొని ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## లక్నేపల్లి గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద



పరిశీలించారు.పోలింగ్ వద్ద ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే అదే లక్నేపల్లి గ్రీన్ పోలింగ్ కేంద్రంలో గ్రీన్ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయగా ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకొన్న ఓటర్లు ఫోటోలు దిగుతున్నారు.

## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ను కలిసిన నూతన పాలకవర్గం.

తుర్కపల్లి ,డిసెంబర్ 17 ( తెలంగాణ పత్రిక)

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని జేతురం తండా గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ , పాలకవర్గం వార్డు సభ్యులు భూక్య శ్రీనివాస్ నాయక్, నునావత్ మంజుల రవి నాయక్,



భూక్య నరేందర్ నాయక్, భూక్య బద్రి,బనోత్ విజయ, తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా యొక్క పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి గారు,గ్రామ శాఖ నూనావత్ బాలు నాయక్, మహేందర్ నాయక్, భాస్కర్ నాయక్,నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసి వెళ్తుండగా కానరాని అనంత లోకాలకు అపర్ణ

నర్సంపేట డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల స్వగ్రామంలో మూడో విడత సాధారణ ఎన్నికల లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన అల్వాల అపర్ణ , భర్త దేవేందర్ బుధవారం ఉదయం 7 గంటలకు ఓటు వేసి వెళ్తుండగా ములుగు జిల్లా నర్సాపూర్ మూల వలపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును డీ కొట్టి



పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న అపర్ణ అక్కడికక్కడే మృతిచెందింది. భర్త దేవేందర్ భూపాల్ పల్లి జిల్లా సింగరేణిలో ఎంప్లాయ్ గా పనిచేస్తున్నాడు .అపర్ణ దేవేందర్ లకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అపర్ణ మరణంతో గురజాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు..

-ఇస్సి పేట, నూతన గ్రామ సర్పంచ్ యారా ముకుంద రెడ్డి..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక( డిసెంబర్, 17)

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామం మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన యర ముకుంద రెడ్డి. అయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నేను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్తిగా నామినేషన్ వేసిన నాటి నుండి నా వెన్నంటే ఉండి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికి ధన్య వాదాలు తెలియ చేస్తున్నాను అని, ఎం ఎల్ ఏ



గండ్ర సత్య నారాయణ రావు. సహకారం తొ ఇస్సేపేట గ్రామఅభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఎసమస్య వున్నా ప్రతి ఒక్కరికి అందుబట లో వుంటూ సమస్య లను పరిష్కరిస్తానని, గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సెల్యూట్.. జయరాజ్ పోలీస్..!

నర్సంపేట డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

చెన్నారావుపేట మండలం బోజేరువు గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పని తీరుకు ప్రజలు సెల్యూట్ పోలీస్ అన్న అని మెచ్చుకుంటున్నారు. గ్రామానికి చెందిన ఓ పండు ముసలావిడ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని గమనించిన హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ ఆమెను తన భుజాలపై పోలింగ్ కేంద్రంలోకి మోసుకు



వెళ్లారు. ఈ దృశ్యం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది.ం

## కొత్తగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ బి.ఎస్. రావు ఏకగ్రీవ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం:18డిసెంబర్ ( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) జనరల్ సెక్రటరీగా ప్రముఖ ఈఎన్‌టీ వైద్యుడు డాక్టర్ బి.ఎస్. రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐఎంఏ సభ్యులంతా ఏకాభిప్రాయంతో ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు. ఎన్నిక అనంతరం డాక్టర్ బి.ఎస్. రావు మాట్లాడుతూ, సభ్యులు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఎంఏ అభివృద్ధికి కృషి చేస్తూ, వైద్యుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తానన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే



లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ప్రైవేటు వైద్యం కూడా తక్కువ ఖర్చుతో, మెరుగైన ప్రమాణాలతో అందేలా చర్యలు చేపడతానని వెల్లడించారు. డాక్టర్ బి.ఎస్. రావు ఏకగ్రీవ ఎన్నికపై వైద్య వర్గాల్లో హర్షం వ్యక్తమైంది.

## న్యాల్కల్ మండల్ గుంజోటి గ్రామంలో బీఆర్ఎస్ విజయ ఢంకా

తెలంగాణ పత్రికజహీరాబాద్ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 17,

న్యాల్కల్ మండలంలోని గుంజోటి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేశెట్టి పాటిల్ గారు విజయ0 దక్కించుకొన్నారని ఆయన గ్రామ ప్రజలకు మరియు యువతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఎప్పటికి ప్రజా సేవలో వుంటాను అని తెలియ చేస్తూ నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఓటర్ కి నా యొక్క అభివందనలు తెలియ చేస్తున్నాను.



## రవీంద్ర నగర్ కాలనీ నూతన వెలేర్ అసోసియేషన్ ను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

నాచారం రవీంద్ర నగర్ కాలనీ వెలేరే అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బండల సత్యనారాయణ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అభినందించి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందరరేగా కొత్తగా ఎన్నికైన సంఘం నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె దామోదర్ రెడ్డి మల్లేష్ యాదవ్ ఎం దామోదర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ హనుమంత రెడ్డి వెంకటేశ్వరులు వి యన్ ఎస్ శర్మ ప్రశాంత్ బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్సార్ ఫౌండేషన్



కామారెడ్డి ,డిసెంబర్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలోని మందపూర్ గ్రామానికి చెందిన చాకలి గంగవ్వ అనారోగ్యముతో మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఖర్మఖండల నిమిత్తం వారి కుటుంబానికి ఎస్ ఆర్.ఫౌండేషన్ (సుభాష్ రెడ్డి) ద్వారా ఆర్థిక సహాఎన్ని ఫౌండేషన్ సభ్యులు బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయికుమార్, జనగామ ఉపసర్పంచ్ పాత స్వామి, అశోక్ గౌడ్, గణేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్ది పేట సర్పంచిని సన్మానించిన సుభాష్ రెడ్డి

కామారెడ్డి ,డిసెంబర్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరిద్‌పేట్ గ్రామానికి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన జీడిపల్లి నర్సింహారెడ్డి హైదరాబాద్‌లో తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి శాలువాతో సత్కరించి, గ్రామాభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

-నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞత తెలిపిన... సర్పంచ్ ఎలికట్టి భరత్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లోని లక్ష్మీదేవిగూడెం గ్రామ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో నన్ను సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు సర్పంచ్ ఎలికెట్టి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీదేవి గూడెం గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని సర్పంచ్ ఎలికెట్టి భరత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తనపై విశ్వాసం ఉంచి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న లక్ష్మీదేవిగూడెంగ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తానని తెలిపారు. నేను గ్రామపంచాయతీలో ప్రజలందరిని పార్టీ బేధం లేకుండా తన దగ్గరికి వచ్చిన ఏ సమస్య అయినా పార్టీలకతీతంగా పనిచేస్తానని తెలియజేశారు. తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అంతేగాక లక్ష్మీదేవిగూడెం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పాటుపడి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

# మావోయిస్టు ఆరేపల్లిఎర్ర గొల్ల రవి ఎక్కడ..?

కామారెడ్డి, డిసెంబర్ 17,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మావోయిస్టు ఉద్యమం లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఉమ్మడి మాచారెడ్డి మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్ లొంగుబాటు, అరెస్టు అంశం కామారెడ్డి జిల్లా లో చర్చనీయాంశమైంది. దండకారణ్యం లో డివిజన్ కమిటీ స్థాయిలో పని చేస్తున్న ఎర్రగొల్ల రవి మావోయిస్టు పార్టీ లో జరుగుతున్న పరిణామాల్లో ఉన్నాడా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆపరేషన్ కగార్ తో కకావికలమవుతున్న తరుణం లో ఎర్రగొల్ల రవి ఆచూకీ పై సందిగ్ధత నెలకొంది. 2001 లో ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమం లో అజ్ఞాతం లోకి వెళ్లిన రవి ఇంటి ముఖం చూడలేదు. ఆయన ఎలా ఉంటాడో కూడా ఎవరికీ తెలియదు. పోలీసుల దాడిలో ఆరెపల్లి లో అతని ఇంట్లో టెన్త్ మెమో పై ఉన్న ఫొటో ను పోలీసులు తీసుకెళ్లిందే ఆనవాలు. లొంగిపోవాలని రవి తండ్రి రామయ్య , తల్లి భూమవ్వ లు పలుమార్లు మాధ్యమాల ద్వారా కోరారు. అయినా రాకపోగా తల్లి తనువు చాలించారు. జిల్లాలో చర్చనీయాంశమైన రవి గురించి అతని అన్న మల్లేష్ ను, పోలీసులను వివరణ కోరగా ఎవరికి ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. ఆంధ్ర, తెలంగాణ, ఒడిషా సరిహద్దుల్లో ఇటీవల వరుస లొంగుబాట్లు, అరెస్టులు, ఎన్కౌంటర్ల నేపథ్యంలో రవి అలియాస్ సంతోష్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారా లొంగిపోయిన వారిలో ఉన్నారా అనే చర్చ జరుగుతుంది.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

-పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు

సంగారెడ్డి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి





మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. నిజాంపేట్ మండల కేంద్రంతో పాటు ర్యాల మడుగు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, పోలింగ్ బూత్‌లలో చేపట్టిన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ విధానం, ఓటర్లకు అందుతున్న సౌకర్యాలు, ముఖ్యంగా వికలాంగులు మరియు వ ృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపా యాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తదితరాలను పరిశీలించి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి నిజాంపేట్, బాచిపల్లి, మీర్‌ఖాన్‌పేట్, రాపర్తి, కడ్పల్, సిర్గాపూర్, చాప్ట(కె), ఆకుల లింగపురం గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంత ృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వాసర్, కంగ్టి, కల్హేర్, కడ్పల్ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలలో పరిస్థితులు, ఉప సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన వివిధ ఫారాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో మూడు విడతల లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని,ఓటర్లు స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని కలెక్టర్ తెలిపారు.

## మాడుగులపల్లి మండలంలో ఎర్రమట్టి దోపిడి, అధికారుల మౌనమే మాఫియాకు ధైర్యం

-ఎలాంటి పర్మిషన్లు లేకుండా లక్షల ఘటిస్తున్న ఎర్రమట్టి అక్రమార్కులు

-అధికారులు నిద్రమత్తు వీడి ఎర్రమట్టి దోపిడీని అరికట్టాలి

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-





మాడుగులపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఎర్రమట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి మండలంలో కొత్త ఇండ్ల నిర్మాణాలు చేపడుతుండటంతో ఇండ్ల నిర్మాణానికి, పెట్రోల్ బంకులకు, ఫంక్షన్ హాల్స్, రైస్ మిల్లులకు, భూములు చదును, చేయడానికి మట్టి అవసరం కాబట్టి మట్టి డిమాండ్ పెరగడంతో మట్టి మాఫియా చుట్టుపక్కల ఉన్న ఎర్రమట్టి ని ఎలాంటి మైనింగ్ పర్మిషన్ రెవిన్యూ పర్మిషన్ తీసుకోకుండా మట్టిని జెసిబి లతో తోడి ప్రైవేట్ టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ఏదేక్షగ మట్టిని తరలిస్తున్నారు. మట్టి మాఫియా ఒక్క టిప్పర్ మట్టి ధర 4000 నుంచి 6000 వరకు విక్రయించి రోజుకు లక్షలు ఘటిస్తున్నారు. కానీ రెవిన్యూ మైనింగ్ అధికారులు తమ కళ్ళముందే ఇంత జరుగుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఏం చెప్పినా వారు పట్టించుకోవడం లేదు ఈ అక్రమార్కులు మట్టి విక్రయించడంలో లక్షలు లాభాలు అర్జిస్తున్న కానీ ప్రభుత్వానికి మాత్రం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా సహజ సంపాదన దోచుకుంటున్నారు. వర్షాకాలం ఈ తవ్వకాలు పెద్ద ముప్పుగా మారుతున్నాయని అక్కడి స్థానికులు వాపోతున్నారు. ఈరోజు మాసనపల్లి గ్రామంలో మట్టిని తరలిస్తున్న విషయం తెలుసుకున్న తెలంగాణ పత్రిక మీడియా ప్రతినిధి నూతనంగా నిర్మించబోతున్న ఫంక్షన్ హాల్ కు దగ్గరికి చేరుకొని టిప్పర్ల సహాయంతో ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తున్న అయొక్క పంక్షన్ హాల్ యజమాని మరియు టిప్పర్, జెసిబి డ్రైవర్ల దగ్గరికి వెళ్లి మీకు మైనింగ్ పర్మిషన్ కానీ రెవెన్యూ పర్మిషన్ కానీ ఉన్నదా అని అక్కడికి వెళ్లి యజమానిని అడగగా మాకు ఎలాంటి పర్మిషన్లు లేవు మాకు పర్మిషన్ లే అవసరం లేదు, ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకో అనే విధంగా మాట్లాడటం జరిగింది. అదే విషయాన్ని మాడుగులపల్లి ఎమ్మార్వో కు చెప్పగా వారు వీఆర్వోలను అక్కడికి పంపించగా వారు తూతూ మంత్రంగా చెప్పి అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. అతను అక్కడి నుండి వెళ్లిపోగానే వారు యధావిధిగా ఎర్ర మట్టిని మళ్లీ తరలించడం జరిగింది. ప్రతిసారి ఇదేవిధంగా జరగడంతో ఎన్ని మార్లు రెవిన్యూ డిపార్ట్మెంట్ కు మైనింగ్ అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయింది అని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ మైనింగ్ అధికారులు నిద్రమత్తు వీడి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఈ మట్టిని ఎర్రమట్టి తరలింపును ఆపేయాలని ప్రజలు కోరుకోవడం జరుగుతుంది. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, అధికారులు నిద్రమత్తు వీడి ఎర్ర మట్టి అక్రమార్కుల పై కఠినమైన చర్యలు తీసుకొని, అయొక్క ఎర్రమట్టి తరలింపును ఆపేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన

-శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 17.



భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ, బస్తీలలో మౌలిక వసతులు కల్పిస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భూగర్భ డ్రైనెజి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, అలాగే మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో శేరిలింగంపల్లి డివిజన్ లో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తాన్నామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్యరహిత, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజీఎం నరేందర్, వాటర్ వర్క్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ రామ్ బాబు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు చాంద్ పాషా, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ సి.వి.భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు చంద్రశేఖర్, ఆర్ కోదండరావ్, యోగి, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, సుబ్బు, సిద్దు, ఆర్ భాస్కర్, ఆర్ కమలాకర్, ఆర్ శ్రీనివాస్, కుమార్, యామిని, కుమార్, జమున రాయల్, అలీం, జిహెచ్ఎంసీ సిబ్బంది మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాట్ ఫలితాల్లో తమ సత్తా చాటిన కేపీ 21 సెంచరీ కళాశాల విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక.

ఇటీవల నిర్వహించిన క్లాట్ పరీక్షలో శంషాబాద్ లోని కెపి 21 సెంచరీ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో బుధవారం ప్రకటించిన క్లాట్ ఫలితాల్లో శంషాబాద్ రాళ్లగూడలోని కెపి 21 సెంచరీ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని కళాశాల యాజమాన్యం కృష్ణ ప్రదీప్, భవాని శంకర్, వరుణ్,వేణు లు తెలిపారు. మా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఏ ఉదయ్ కుమార్ క్లాట్ ఎంట్రెన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరీలో 51 ర్యాంకు, అదేవిధంగా తెలంగాణ ఎస్టీ క్యాటగిరి లో మొదటి ర్యాంకు, బాలికల విభాగంలో వర్షిని రాథోడ్ ఆల్ ఇండియా ఎస్టీ ర్యాంకు 211,





తెలంగాణ క్యాటగిరిలో 11వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ కే పి 21 సెంచరీ కళాశాల నుంచి మొదటి ర్యాంకు 11వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం- గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి : కాట దంపతులు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

గుమ్మడిదల మండలంలోని గ్రామ పంచాయతీలకు జరిగిన తొలి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచులు, వార్డు మెంబర్లకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో వీధిలైట్లు, శానిటేషన్, త్రాగునీటి సమస్యలపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ సర్పంచుల విజయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి కీలకమని





పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. సేవాగుణంతో పనిచేసే నాయకులకు ప్రజల గుర్తింపు తప్పక ఉంటుందని తెలిపారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులేనని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తామని హామీ ఇచ్చారు. ఓటమి చెందిన కాంగ్రెస్ నాయకులు నిరుత్సాహపడకుండా గ్రామాల్లో మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.

# మియాపూర్ డివిజన్ పరిధిలోని జీహెచ్‌ఎంసీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం

శేలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 17.

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లను పంపిణీచేయడం హర్షణీయం .బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మియాపూర్ డివిజన్ జేపీ నగర్ కాలనీ కమాన్ వద్ద, రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జిహెచ్ఎంసి కార్మికుల కోసం సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దుప్పట్లను అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత రోజు





రోజుకు పెరుగుతుంది, రోజు పొద్దున్న లేచి నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూ, వారి సేవలకు గౌరవానివ్వడం, అండగా నిలవడమే మన కర్తవ్యమని గుర్తుచేస్తూ ఈరోజు వారికి అండగా నిలుస్తూ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన గణేష్ ముదిరాజ్ ని అభినందించారు, మన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మన నాయకులు , కార్యకర్తలు వారికి సాధ్యమైనంత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మాజీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, శ్రీనివాస్, వినోద్ యాదవ్, విజయేందర్, శివరాజ్, శివారెడ్డి, రాము, భాష శివా, సోనూ, నాగులు,కాలనీ వాసులు సుమన్, మహేష్, మరియు జిహెచ్ఎంసి కార్మికులు మొదలగు వారు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో మూడు చిరుతపుల్ల సంచారం

-బెదిరిపోతున్న ప్రజలు
-భయాందోళనకులకు గురవుతున్నగ్రామీణ ప్రజలు.
-పులుల జాడ తెలియక ప్రజలు, రైతులు అయోమయం

కామారెడ్డి , డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక్ల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లో పెద్దపులిల సంచారంతో ప్రజలు, రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, మాచారెడ్డి అటవీ ప్రాంతం, పాల్వంచ మండలం, బిబిపేట్, భిక్కనూరు మండలల్లో పులులు ఆవు, గేదెలపై దాడి చేసి చంపుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. రైతులు ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి జంకుతున్నారు. ద్విచక్ర వాహనదారులు దూర ప్రాంతాలకు వెళ్లడానికి జంకుతున్నారు. ఒక్కటి కాదు 3పులులు సంచరిస్తున్నాయని ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం జరగడంతో క్షణం క్షణం భయం భయంగా మారింది. జనావాసాల్లో గ్రామాల చివరలో ఉన్న కాలనీలు సైతం పులి ఎప్పుడు వచ్చి దాడి చేస్తుందో అని తెలిసి బయటకు వెళ్లడానికే నిరాకరిస్తున్నారు. మొత్తానికి పెద్దపులిల సంచారంతో ఆయా మండలాల్లో నాయనా పులి వచ్చే కథ మేరకు పులి కనిపించిందని, ఈ ప్రాంతంలో తిరుగుతుందని, జనావాసాల వైపు వస్తుందనిజోరుగా ప్రచారం గ్రామాల్లో జరగడంతో భయాందనాలకు గురవుతున్నారు. 3పులులు తిరుగుతున్నాయని జోరు ప్రచారం జరగడంతో గ్రామాల్లో క్షణక్షణం భయం భయంగా మారింది. ఫారెస్ట్ అధికారులు పెద్దపులను పట్టుకొని గ్రామాల ప్రజలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి: డీసీపీ రీతి రాజ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మై హోమ్ అంకురా గేటెడ్ కమ్యూనిటీలో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏసీపి శ్రీనివాస్ కుమార్, కొల్లూరు ఎస్‌హెచ్‌ఓ గణేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదాపూర్ డీసీపీ రీతి రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ రీతి రాజ్ మాట్లాడుతూ, న్యూ ఇయర్ వేడుకల సమయంలో సౌండ్ పొల్యూషన్, అధిక మద్యం సేవనం, డ్రగ్స్ వినియోగం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని




హెచ్చరించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వేడుకలు నిర్వహించరాదని సూచించారు. నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించాలంటే తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని, నిర్ణయించిన సమయాన్ని కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గేటెడ్ కమ్యూనిటీ నివాసితులు తెలిపిన పలు అంశాలపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ నివాసితులు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది,మల్లెపల్లి రాజేందర్ రెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రజల సహకారంతో శాంతియుతంగా, సురక్షితంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని పోలీసులు కోరారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల



అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు.అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సంగారెడ్డి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తా ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి నియోజకవర్గ గ్రామాల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. ఇటీవల గెలుపొందిన ఇరికిపల్లి సర్పంచ్ సుప్రియను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయం లో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రతి సర్పంచ్ గ్రామ గ్రామాన గెలిచినటువంటి టీఆర్ఎస్ నాయకులు ప్రతి ఊర్లో అభివృద్ధి కార్యక్రమాలు చూపించాలని ఆయన తెలిపారు. మళ్లీ మన గవర్నమెంట్ రావాలంటే మనకు చాతనైనంత ఊరుని అభివృద్ధి చేస్తేనే మనం ముందంజలో ఉంటామని ఆయన సూచించారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్క సర్పంచ్ ప్రతి ఊరికి మేలు చేసే విధంగా పనిచేయాలని అందరికీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి మాది చైర్మన్ బుచ్చిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మహత్మ గాంధీ, ఉపాధి హామీ చట్టం పేరు మార్పు ఆలోచనను విరమించుకోవాలి, సోంపంగి అఖిల్.

కోదాడ :డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

మోది ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దుచేసి 2025 పేరుతో 197 బిల్లును తెచ్చారని, ఈ బిల్లు చట్టం అయితే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెం గా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికేసి భారత్ 2047 లో భాగంగా చేస్తూ గ్యారెంటీ రోజుగార్ మరియు అజీవిక మిషన్ వి బి - జీ రామ్ జీ 2025 బిల్లును తెచ్చారని అన్నారు. ఎంతోమంది పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో గల మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించడం ఆలోచనను విరమించుకోవాలని తెలిపారు. బ్రిటిష్ వారిని ప్రార దొలి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయని పేరును కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆ మహాత్ము గాంధీ పేరు లేకుండా మార్పు చేయడం ఆయనను అవమాననపరచడమే అన్నారు.



# విద్యార్థులకు కంటి పరీక్షలు



కోదాడ : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో బుధవారం ఆర్ బి ఎస్ కే (రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం సారధ్యంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. 18 మంది కంటి దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించినారు. వీరికి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి సంబంధించిన పరికరాలను అందించనున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ డిప్యూటీ, డి. ఎం అండ్ హెచ్ ఓ సిబ్బంది డాక్టర్ శైలజ , జగన్మోహన్ , మంగమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్లో కొన్ని మండలాలకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు కరెంటు బంద్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ ఎలక్ట్రికల్ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ ఇంజనీర్ శ్రీనివాస చారి మాట్లాడుతూ గురువారం రోజు మిర్యాలగూడ 220 కె.వి సబ్‌స్టేషన్లో మెయింటెనెన్స్ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు బందు చేయడం జరుగుతున్నది. మిర్యాలగూడ వన్ టౌన్, టు టౌన్, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి, ఈ మండలాలకు సంబంధించిన 33 కె.వి / 11 కెవి సబ్‌స్టేషన్లకు కరెంటు బందు అవుతుంది, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఏడిఈ రవికుమార్, ఏఈలు, టు టౌన్, రవీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్, అమర్ సింగ్, బాలు, నవీన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటిని కలిసిన దమ్మపేట సర్పంచ్ అభ్యర్థులు



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 17

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, వైస్ సర్పంచ్ ఆంగోతి శ్రీనివాసరావు, వార్డుసభ్యులు బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, దమ్మపేటను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. సర్పంచ్ మరియు సభ్యులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడి భవిష్యత్ అభివృద్ధి పనులపై సూచనలు అందించారు.

# పటాన్‌చెరు మండల నూతన సర్పంచులకు ఘన సన్మానం

-సేవతోనే ప్రజల హృదయాలు గెలవాలి : కాట దంపతులు



పటాన్‌చెరు నియోజకవర్గం డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు సర్పంచులుగా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా క్యాసారం, నందిగామ గ్రామాల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరవేయడంలో సర్పంచుల బాధ్యత కీలకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్పంచుల విజయం వెనుక పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఉందని కొనియాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు.

# వీధి కుక్కల స్వైర విహారం...

-ప్రజలను పరుగులు పెట్టిస్తున్న కుక్కలు

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలంలో పలు గ్రామాలల్లో మండల వ్యాప్తంగా కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వివిధ గ్రామాలలో ఈ గ్రామం ఆ గ్రామం అనే తేడా లేకుండా గుంపులు గుంపులుగా రోడ్డుపైకి తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనాలు, ను వెంబడించి పరుగులు పెట్టిస్తున్నాయి వీధి కుక్కల స్వైర్య విహారంతో ప్రజలు బాంబేలేతుతున్నారు. రాత్రివేళలో రోడ్లపైకి గుంపులు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్లే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు. రాత్రిపూట ప్రయాణించే ద్విచక్ర వాహన శోధకులు ఎక్కడో ఒకచోట వీధి కుక్క వెంబడించి గాయపడుతున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు ఎక్కడ పెద్ద సంఘటనలు జరగలేదు. కావున ఒకవేళ ఏదైనా పెద్ద సంఘటన లు జరిగినప్పుడే అధికారులు స్పందిస్తారు కావచ్చు అని గుసగుసలు వినిపిస్తున్నాయి.



# యువత బీ.ఆర్.ఎస్ లోకి రావాలి

- బీ.జే.పి నుండి బీ.ఆర్. ఎస్ లోకి చేరిన కార్తిక్ కు మరియు వారి అనుచరులకు అభినందనలు.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 17.

కొత్తగా పార్టీ లో చేరిన నాయకులను కలుపుకొని పోవాలి. బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.కొండాపూర్ డివిజన్ లో అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి,సంగారెడ్డి రెడ్డితో కలిసి హాజరైన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ మరియు వారి అనుచరులతో సుమారు 50 మంది బీ.ఆర్. ఎస్ పార్టీ లో చేరిన



సందర్భంగా వారిని అభినందిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరటానికి యువత ముందుకు వస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారు అని రాబోయే కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీ.ఆర్. ఎస్



పార్టీ జెండా ఎగురవేస్తాం అని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో చారి,రాము,అన్వర్,శివ,నాగ్ రాజ్,బల్ రాజ్,సాయి, బాబు,శ్రీను,చిన్న,పవన్,అనంత రెడ్డి,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

-ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి.

-100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 17.

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులు, కార్పొరేటర్ తో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు



అందుబాటులోకి తీసుకు రావాలని , యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పి ఎ సి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది . ప్రజలకు ట్రాఫిక్‌రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ . పునరుద్ఘాటించారు.

# బీసీ రిజర్వేషన్లపై పార్లమెంటులో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి

-బిఆర్ఎస్ పెట్టిన ప్రైవేట్ బిల్లుకు బిజెపి,కాంగ్రెస్ పార్టీలు మద్దతు తెలిపాలి.... లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో ప్రవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బీసీ బిల్లుకు కాంగ్రెస్ బిజెపి పార్టీలు మద్దతు పలకాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీలు జనాభాలో



56% పైగా ఉన్న బీసీలను మోసం చేస్తున్నాయని అసెంబ్లీలో చట్టం చేసినప్పుడు అన్ని పార్టీలు మద్దతు పలికి చివరకు రిజర్వేషన్లు పెంచకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతు కోశారని అన్నారు. తెలంగాణ బీసీ ఎంపీలు పార్లమెంట్ లో బీసీ బిల్లు కోసం గళమెత్తాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, గూడూరు భాస్కర్, వీరస్వామి, తాటికొండ శ్రీనివాస చారి, వి.రాజేశ్వరి, వెంకటమ్మ, బండిగారి రాజు గౌడ్, అనంతోజు బ్రహ్మచారి, నాయన%శీ%పల్లి శ్రీనివాస్ గౌడ్, గంగాభవాని, కడారి వెంకటేష్, వాడపల్లి మాధవ్, మేరు శ్రీ లక్ష్మీ, గంగాభవాని, సురేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి ముందే అభివృద్ధి పనులకు శ్రీకారం

-వరదవెల్లిలో నూతన సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి గా పోటీ చేసి ఘన విజయం సాధించిన బోయిన్పల్లి మండలం వరదవెల్లి గ్రామ నూతన సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి ప్రజాసేవ పట్ల తన నిబద్ధతను ప్రమాణ స్వీకారానికి ముందే చాటుకున్నారు. అధికారికంగా బాధ్యతలు చేపట్టకముందే గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి గ్రామస్తుల మన్ననలను పొందుతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామపంచాయతీ భవనానికి రంగులు వేయించడం, గ్రామంలోని అన్ని వార్డుల్లోని వీధులను ట్రాక్టర్ బ్లేడ్ బండితో శుభ్రం చేయించడం వంటి పనులను ప్రారంభించారు. దీంతో గ్రామంలో పరిశుభ్రతతో పాటు అభివృద్ధి వాతావరణం నెలకొంది. నూతన సర్పంచ్



చూపుతున్న చొరవ గ్రామస్థుల్లో నూతన ఆశలు నెలకొల్పుతుంది. ఈ సందర్భంగా సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పనిచేయడమే తన లక్ష్యమన్నారు. అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయకముందే అభివృద్ధి పనులు ప్రారంభించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. విద్య, పారిశుధ్యం, మౌలిక వసతులు,



ఆరోగ్యం, ఉపాధి వంటి అన్ని రంగాల్లో గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారం, ఐక్యతతో ముందుకెళ్తే వరదవెల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. నూతన సర్పంచ్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి చూపుతున్న , ముందస్తు చర్యలు గ్రామంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించాయని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ప్రశంసిస్తున్నారు. బాధ్యతాయుతమైన పాలనకు ఇది ఆరంభమేనని వారు అభిప్రాయపడుతున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**-రూ.42 లక్షలతో ఉప్పల్ సూర్యనగర్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 42 లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను డిఈ వెన్నెల్లా గౌడ్ ఏఈ రాజ్ కుమార్ మరియు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారి సత్యనారాయణ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే సూర్యనగర్ నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ప్రసాద్ వి వెంకటేశ్వర్లు కృష్ణ రెడ్డి రాజేశ్వరి ఉషన్న మేకల రామ్ రెడ్డి షమీర్పేట్ హనుమంత్ రెడ్డి రామలక్ష్మి తుమ్మల దేవి రెడ్డి బొమ్మాజీ రత్నం శంకర్ శాస్త్రి షమీర్పేట్ రాకేష్ రెడ్డి దీక్షిత్ సంజీవ్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ బీమ్ సేన కంచమిది శ్రీనివాస్ లింగ రెడ్డి బొడిగె మల్లేష్ వెంకటేష్ డిసి ఎం పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వాహనంలో ఆసుపత్రికి తరలింపు

**-మానవత్వం చాటిన కామారెడ్డిజిల్లా కలెక్టర్**

కామారెడ్డి, డిసెంబర్ 17,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డి జిల్లానిజాం సాగర్ - మాగి మధ్యలో జరిగిన ఆటో, బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మానవత్వంతో స్పందించి వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు వివిధ మండలాల్లో కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద కోడ్‌పగల్‌లో ఓటు వేసి తిరిగి వస్తున్న సమయంలో ఆటో, బైక్ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. ప్రమాదాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా వాహనంలో సమీప ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

# కామారెడ్డి జిల్లాలో3 వ దశలో పోలింగ్ 85.95 శాతం

**-జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డులు ఎన్నికలు**

**-కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, డిసెంబర్ 17, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)




మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో బాన్సువాడ నియోజక వర్గంలోనీ 8 మండలాలు అయిన బాన్సువాడ, బిచ్కొండ, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్ మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు . ఈ సందర్భంగా నస్రుల్లాబాద్ మండలం దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డోంగ్లి మండలం మాదన్ హిప్పార్గ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల , డోంగ్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలించారు ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు వివరించారు. దివ్యాంగులు, వృద్ధుల కొరకు వీల్ చైర్ లు, ర్యాంప్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన మూడవ విడత లో 85. 95 శాతం పోలింగ్ జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మార్కండేయ దేవాలయ పనులను పరిశీలించిన

**-నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్**

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల పట్టణంలోని ప్రసిద్ధ మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధి పనులను నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ, సంప్రదాయ శిల్పకళకు తగ్గట్లుగా దేవాలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా గర్భగుడి, మండపాలు, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పనులు పూర్తయ్యాక సిరిసిల్లలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే కేంద్రంగా మారుతుందని, పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు దూడం శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీగిరి గిరి ప్రదక్షిణ కు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలి

**- శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:




శ్రీకృష్ణ పరమాత్మ పూజకై గొల్లభామలు వేకువనే నిద్రలేచి ధనుర్మాస వ్రతానికై ఎంతో వడివడిగా సిద్ధమై ప్రార్థించే ఈ మాసంలో వచ్చు పుష్య మాస శుద్ధతదియ, శ్రవణా నక్షత్రం రోజున శ్రీగిరి పై కొలువైయున్న శ్రీనివాసుని దర్శనార్థం గిరిప్రదక్షిణ చేసి స్వామి వారిని దర్శించినచో అపరిమితమైన ఆనందం, శ్రీవారి ఆశీస్సులు లభిస్తాయని శ్రీగిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం తెలిపారు. ఈ డిసెంబర్ 23వ తేదీ ఉదయం 5 గంటలకు శ్రవణా నక్షత్రమును పురస్కరించుకొని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సుమ శోభితమైన పల్లకిలో ప్రతిష్టించి గోవింద నామస్మరణ చేస్తూ సామూహికంగా భక్తులంతా గిరి ప్రదక్షిణ చేయడం జరుగుతుందని కనుక ఒంగోలు మరియు పరిసర ప్రాంత హిందూ బంధువులందరూ బంధుమిత్ర సమేతంగా శ్రీగిరి పాదపీఠము వద్దగల బాపూజీ గోశాలలో గోపూజ నిర్వహించి గిరి ప్రదక్షిణలో పాల్గొని శ్రీవారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# నూతన ఉప సర్పంచ్ కు సన్మానం



(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)డిసెంబర్-17

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన పోలం మల్లేష్ యాదవ్ ఉపసర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మిత్రుడు ప్రవీణ్ రెడ్డి శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పోలం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని,ప్రజా సేవ నా లక్ష్యంగా ముందుకు వెళ్తానని,గ్రామ ప్రజలకు, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేల కృషి చేస్తానని తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్ట్ ముత్యాల ప్రవీణ్ రెడ్డి మరియు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న..



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/12

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది...

# ఆత్మకూరులో ఓటు హక్కు వినియోగించుకున్న డిసిసి , కూడా చైర్మన్ ఇనగాల



ఆత్మకూర్: డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి సతీమణితో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నారాయణఖేడ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

సంగారెడ్డి డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి నిజాంపూర్ గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతూస్ పంకాజ్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ కు బటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ జరిగినందుకు ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.